

స్టేషన్‌ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, నియోజకవర్గ ప్రజలు



ఆర్వోకు రెండో సెట్ నామినేషన్ పత్రాలందిస్తున్న కడియం శ్రీహరి, చిత్రంలో ఎమ్మెల్యే రాజయ్య

# ‘స్టేషన్’ జనపురం..

- ఉప్పెనలా తరలివచ్చిన గులాబీ శ్రేణులు
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి
- హాజరైన మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలని పిలుపు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 8 : ఎటుచూసినా వేలాదిగా తరలివచ్చిన జనం.. ఉప్పెనను తలపించేలా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు.. జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ నినాదాలు.. గులాబీ పార్టీ కార్యకర్తలు, సబ్బండవర్గాలతో గురువారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గురువారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో రామ్మూరికి నామినేషన్ పత్రాలు అందజేశారు. మొదటి సెట్‌ను జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, కడియం కావ్య, జోగు కుమారస్వామితో కలిసి నామినేషన్ వేశారు. రెండో సెట్‌ను మధ్యాహ్నం 2.45 గంటల ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, పెసరు రమేశ్, గాదెపాక అయోధ్యతో కలిసి దాఖలు చేశారు. భారీ ర్యాలీలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు బతుకమ్మలు, పీరీలతో కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుల్లు, కోలాట కళాకారులతో ఎంపీడీవో కార్యాలయం నుంచి శివాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ముందుగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ కడియం శ్రీహరి నామినేషన్‌కు తరలి వచ్చిన జనాన్ని చూస్తే ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతాయన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్‌కు అడ్డా అని, గతంలో కడియం శ్రీహరి ఈ నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. ఇద్దరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థిగా కడియం శ్రీహరికి అవకాశం ఇచ్చారని, భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

**ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా ..**
**– బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి.**

గత ఎన్నికల్లో తనను ఎంపీగా, డాక్టర్ తాటికొండ రాజయ్యను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో దీవించారు. ఈ సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ నన్ను ఆశీర్వదించారు. నామినేషన్‌కు వచ్చిన పార్టీ శ్రేణులను చూస్తుంటే నియోజకవర్గంలో పార్టీ ఎంత పటిష్టంగా ఉందో అర్థమవుతోంది. ఈ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం. సీఎం కేసీఆర్ పాలనపై నమ్మకం, విశ్వాసం ప్రజలకుంది. అందుకే ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చారు. మీకందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. నియోజకవర్గ ప్రజలు అశీర్వదిస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎమ్మెల్యే రాజయ్య, మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో, సీఎం కేసీఆర్ ఆశీస్సులతో లెదర్ పార్క్ పునరుద్ధరిస్తా. నిరుపేద దళిత కుటుంబాలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటా. గెలిచిన ఆరు నెలల్లో నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తా. నియోజకవర్గ విద్యార్థుల కోరిక మేరకు మొదటి సంవత్సరంలోనే జనరల్ డిగ్రీ కళాశాల వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

**బీఆర్ఎస్‌లో చేరిన**
**డాక్టర్‌బొల్లపల్లి కృష్ణ**


టీ–పీసీసీ వైద్య విభాగం సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లపల్లి కృష్ణ ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. కడియం నామినేషన్ అనంతరం పబ్లిక్ మీటింగ్‌లో మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మాజీ ఎమ్మెల్యే ఆరోగ్యం, రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేశ్వర్లు, చేపూరి వినోద్, వేలేరు జడ్పీటీసీ సరిత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి, కడియం యువసేన సభ్యులు, కడియం సోషల్ మీడియా వారియర్స్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు , నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలను సమస్యలపైని నిలదీయాలి : మంత్రి ఎర్రబెల్లి



ఆరు దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్ ఈ దేశానికి, తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏంటని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. ప్రస్తుతం మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ కంటే గొప్పగా ఏం చేస్తున్నారని నిలదీశారు. ఎన్నికలు రావడంతో ఓట్లకోసం వచ్చే నాయకులను నిలదీయాలని ఆయన సూచించారు. రేవంత్ రెడ్డి ఓ బ్రోకర్.. ఓటు కోసం ప్రజలను మాయ మాటలతో మోసం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేక, సాగునీరు లేక మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి, పంటలు ఎండి ఎంతో నష్టపోయారన్నారు. తెలంగాణ వచ్చాక సాగునీరు, కరెంటు ఇవ్వడమే కాకుండా రైతుకు పెట్టుబడి సాయం అందిస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. రైతులకు 24 గంటల కరెంటు ఎందుకు మూడు గంటలు చాలు అని చెప్పిన రేవంత్‌రెడ్డి తెలంగాణలో 24 గంటల కరెంటు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రైతు ప్రభుత్వం అన్నారు. ఈ నియోజవర్గానికి కడియం శ్రీహరి ఉండడం మీ అదృష్టమని, కడియంను లక్ష మెజార్టీతో గెలిపిస్తే ఈ నియోజకవర్గ అభివృద్ధికి నేను, ఎమ్మెల్యే రాజయ్య కృషి చేస్తామన్నారు.

## ఊర్ల పేర్లు, సమస్యలు తెలియని కాంగ్రెస్ అభ్యర్థి : కడియం



ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇందిరకు నియోజకవర్గంలోని ఊర్ల పేరు, గ్రామాల్లోని సమస్యలు ఏమాత్రం తెలియవని కడియం శ్రీహరి అన్నారు. అభివృద్ధి ఎలా చేయాలో తెలియని ఇందిరకు ఓటు వేస్తే చిన్న పనికి కూడా మీరు హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. బీఆర్ఎస్‌ను ఆధరిస్తే ఎమ్మెల్యే రాజయ్య, నేను మీకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ పాలనను చూసి ఓటేయాలని కోరారు. అవినీతి కుంభకోణాల కాంగ్రెస్, మతతత్వ బీజేపీకి గుణపాఠం చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రేవంత్‌రెడ్డి ఓ బ్రోకర్.. జోకర్

- బ్లాక్‌మెయిల్‌తో భూకబ్జాలు చేసే చరిత్ర అతడిది..
- రేవంత్‌రెడ్డి కాదు.. రేటెంతరెడ్డి..
- డబ్బులకు సీట్లు అమ్ముకున్న వ్యక్తి
- ఉచిత విద్యుత్‌పై మాట్లాడడం హాస్యాస్పదం
- ప్రజలు ఓటుతో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ఝాన్సీరెడ్డి పెద్ద మోసకారి.. గుణపాఠం తప్పదు
- బీఆర్ఎస్ నేత ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, నవంబర్ 9: టీ–పీసీసీ అధ్యక్షుడు ఓ పెద్ద బ్రోకర్.. జోకర్ అని రేవంత్‌రెడ్డి బ్లాక్ మెయిల్ చరిత్ర తెలంగాణ ప్రజలందరికీ తెలుసని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డిని పేరు రేటెంతరెడ్డి అని సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే సీట్లను వందల కోట్లకు అమ్ముకున్న చరిత్ర రేవంత్‌రెడ్డిదని ధ్వజమెత్తారు. ప్రతి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గర వందల కోట్లు వసూలు చేశాడని, సొంత పార్టీ నేతలే విమర్శించడం సిగ్గు చేటన్నారు. రేవంత్‌రెడ్డి బతుకు బ్లాక్‌మెయిల్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయడమే రేవంత్‌రెడ్డి నైజమన్నారు. భూ కబ్జాలు చేసిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. కొడంగల్‌లో ఓడిపోయిన వ్యక్తి పాలకుర్తిలో మాట్లాడడం సిగ్గు చేటన్నారు.రేవంత్‌రెడ్డి బ్రోకర్ జోకర్ మాటలు పాలకుర్తి ప్రజలు నమ్మరన్నారు. హెలికాప్టర్‌లో వచ్చే బతుకా నీది అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పెద్ద దొంగ అన్నారు. బాబ్లీ కోసం నేను టీడీపీ ఎమ్మెల్యేలు పోరాటం చేసి జైలుకు వెళ్తే రేవంత్‌రెడ్డి తప్పించుకుని పారిపోయాడన్నారు. దెబ్బలు సైతం తిన్నామని, కేసుల పాలయ్యామన్నారు. తెలంగాణ కోసం టీడీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే రేవంత్‌రెడ్డి బాబు చెప్పిన మాటలు విని పారిపోయాడని చెప్పారు. రేవంత్‌రెడ్డి పిచ్చి పిచ్చిగా మాట్లాడితే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి చరిత్ర నాకు బాగా తెలుసన్నారు. అతడికి వందల ఎకరాల ఆస్తి ఉందన్నారు. 250 ఎకరాల భూమిని రామకృష్ణ మఠానికి అప్పగించానన్నారు. తన గురించి మాట్లాడే అర్హత రేవంత్‌రెడ్డికి లేదన్నారు. రేవంత్‌రెడ్డి కుటుంబ చరిత్ర తనకు తెలుసన్నారు. వాల్ పెయింటర్ నుంచి ప్రింటింగ్ ప్రెస్ నుంచి లక్షల కోట్లు ఎలా సంపాదించావని ఎర్రబెల్లి ప్రశ్నించారు. తాను మచ్చలేని మనిషినన్నారు. రేవంత్‌రెడ్డికి తన గురించే మాట్లాడే అర్హత లేదన్నారు. ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న దొంగ రేవంత్‌రెడ్డి అన్నారు. అతను తప్పు చేసి నాపై మాట్లాడడం తగదన్నారు. ఓటుకు నోటు కేసుకు తనకు సంబంధం లేదన్నారు. నేను ప్రజల మద్దతుతో ఏడు సార్లు గెలిచానని, కాంగ్రెస్, బీఆర్ఎస్ గాలిలో కూడా గెలిచిన వ్యక్తినన్నారు. సీఎం కేసీఆర్ తర్వాత వరుసగా గెలిచిన ఎమ్మెల్యేనన్నారు. పాలకుర్తి ప్రజలు తనను మరోసారి గెలిపిస్తారన్నారు. రేవంత్‌రెడ్డి మాయమాటలను పాలకుర్తి ప్రజలు నమ్మరన్నారు. రేవంత్‌లాగా కొడంగల్‌లో ఓడిపోలేదన్నారు. కొడంగల్‌తో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నా రేవంత్ ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి కరెంట్ విషయంలో మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. అమెరికాకు వెళ్లి మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్‌రెడ్డి పాలకుర్తికి వచ్చి 24 గంటల కరెంట్ ఇస్తామనడం సిగ్గు చేటన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఐదు గంటల కరెంట్ చాలన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటకలో 24గంటల కరెంట్ ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. కర్ణాటకలో మూడు గంటలు, ఛత్తీస్‌గఢ్‌లో 6 గంటలు, రాజస్థాన్‌లో 7 గంటల కరెంట్ ఇస్తున్నారన్నారు. విద్యుత్‌పై మాట్లాడడానికి రేవంత్‌రెడ్డికి సిగ్గు ఉండాలన్నారు. కాంగ్రెస్ సభలో పాలకుర్తి ప్రజలను రేవంత్‌రెడ్డి కాలుతో తన్నడం బలుపా అని మండిపడ్డారు. వీరులు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పాలకుర్తి ప్రజలు ఓటుతో రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్‌ను తన్ని తరిమికొట్టాలన్నారు.

**పౌరసత్వం లేని అత్త... వారసత్వం లేని కోడలు**
**– డాక్టర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి**

పాలకుర్తికి పౌరసత్వం లేని అత్త...వారసత్వం లేని కోడలు దొరికారని వారిని పాలకుర్తి ప్రజలు చిత్తుగా ఓడిస్తారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ఝాన్సీరెడ్డి పెద్ద మోసకారి అన్నారు. పౌరసత్వం లేకుండా పాలకుర్తి ప్రజలను మోసం చేయాలని చూసిందన్నారు. ఆబద్ధాలు ఆడుతూ పాలకుర్తి ప్రజల జీవితాలతో చెలగాటాలాడాలని చూస్తోందన్నారు. ఝాన్సీరెడ్డి ఆమె కోడలు యశస్విని రెడ్డి ఓడిపోవడం.. అమెరికాకు వెళ్లిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. యశస్విని రెడ్డికి పాలకుర్తికి ఏం సంబంధమని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డ అమెరికా కోడలు మాత్రమేనన్నారు. రేవంత్‌రెడ్డి పెద్ద గజదొంగ అని మండిపడ్డారు. రూ.100 కోట్లకు ఎమ్మెల్యేల సీట్లు అమ్ముకున్నాడన్నారు, తనతో పాటు మానవతరాయ్, నాగం జనార్దన్‌రెడ్డి, చిన్నారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డితో పాటు ఎంతో మందిని ఊచకోత కోశాడని ధ్వజమెత్తారు. పాలకుర్తి సీటును ఝాన్సీరెడ్డికి రూ.10 కోట్లకు అమ్ముకున్నాడన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసాల పార్టీ అన్నారు. ఆరు మోసాలతో తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం ఖావడం ఓ కల మాత్రమేనన్నారు. పాలమూరోడికి పాలకుర్తి పౌరుషం చూపిస్తామన్నారు., పాలకుర్తి ప్రజలను తన్మిన రేవంత్‌రెడ్డిని తన్ని తరిమికొడతామన్నారు. ప్రజల మనిషి ఎర్రబెల్లి దయాకర్‌రావును 60 వేల నుంచి 70 వేల మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ధరావత్ గాంధీనాయక్, ఎర్రబెల్లి రాఘవరావు, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, ముస్కు రాంబాబు, మాచర్ల ఎల్లయ్య, డాక్టర్ మేడారపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.